క్లుప్తంగా

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్స్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ఉదయం 6 గంటల నుంచి ఉచితంగా షుగర్ పరీక్షలు చేస్తారన్నారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్టు వైద్యులు హర్షవర్ధన్‌రెడ్డి సలహాలు సూచనలు అందిస్తారన్నారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న పులివెందుల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

గండి నిత్యాన్నదానానికి విరాళం


దాతలను సత్కరిస్తున్న ఆలయ అధికారి ముకుందరెడ్డి

చక్రాయపేట : గండి వీరాంజనేయస్వామి సన్నిధిలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం విరాళాలు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. కడప నగరం ఇందిరానగర్‌కు చెందిన గజ్జల జీవన్‌రెడ్డి, ఆయన సతీమణి ఉషాభారతిలు రూ.50,116లు అందజేశారన్నారు. అలాగే విరాళాల కౌంటర్ ద్వారా వచ్చిన రూ.38వేలుతో కలిపి మొత్తం రూ.88,116లు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక పూజలు చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాఘవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్బీకేను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దముడియం : పెద్దపసుపుల గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. సబ్సిడీ శనగల పంపిణీపై రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆర్బీకేల్లో రైతుల తంబ్ పడితేనే కూపన్లు ఇస్తున్నారని అయితే చాలమంది రైతులకు తంబ్ పడకపోవడంతో కూపన్లు ఇవ్వలేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్యను తెలియజేశారు. రైతుల ఫోన్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ మీద శనగల కూపన్లు ఇచ్చే విధంగా ప్రయత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి రివార్డు

ముద్దనూరు : స్థానిక పోలీసు సిబ్బందికి సీఐ నరేష్‌బాబు శనివారం క్యాష్ రివార్డు అందజేశారు. ఈనెల 4వ తేదీన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి యామవరం వద్ద గంగన్న అనే వ్యక్తి మరణించాడు. ఈ వాహనాన్ని ఒక రోజులోనే గుర్తించిన హెడ్‌కానిస్టేబుల్ ఓబులేసు, హోంగార్డు జయవర్ధన్‌రెడ్డిలకు సీఐ క్యాష్‌రివార్డు అందజేశారు. అదేవిధంగా స్టేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రవికాంత్‌కు క్యాష్ రివార్డు సీఐ అందించారు.

అంబకపల్లెలో కళాజాత


మాట్లాడుతున్న రూరల్ సీఐ బాలమద్దిలేటి

లింగాల : మండలంలోని అంబకపల్లెలో శుక్రవారం రాత్రి డేగా కళాజాత బృందం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముటాకక్షలు, సైబర్ నేరాలు, నాటుసారా తయారీ, ఎర్రచందనం, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశిల్ ఆదేశాల మేరకు కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ బాలమద్దిలేటి, లింగాల ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ

కొండాపురం : కోనవారిపల్లె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ విత్తనాలను ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో మండల కేంద్రంలో విత్తనాల కోసం రాత్రిబవళ్లు వేచి విత్తనాలు అరకొరగా తెచ్చుకునేవాళ్లమన్నారు. మన ప్రభుత్వంలో రైతుల వద్దకే సబ్సిడీ విత్తనాలు వస్తున్నాయన్నారు. అనంతరం కోనవారిపల్లె, బి.కొట్టాలపల్లె, బురుజుపల్లె గ్రామాల్లో సాగు చేసే శనగపంట పొలాల్లోకి ఆడవి ఆవుల బెడద కాపాడాలని రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవీ రామంజల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజ నరసింహారెడ్డి, శేఖర్, నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, శివారెడ్డి, డీలర్ అశ్వర్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం


చింతకొమ్మదిన్నె : వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


పెద్దముడియం : వృద్ధుడిని పరీక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు తెలిపారు. శనివారం బుగ్గలపల్లి సచివాలయ పరిధిలోని నాగిరెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.దీప్తి, వైద్యులు రాఘవేంద్ర, సునీత, విజయ్‌కుమార్, భరత్‌కృష్ణ, తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీధర్‌లను పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష్య కార్యక్రమంలో పాల్గొని పరిశీలించి ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి సంబంధిత ఆసుపత్రికి పంపేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీని పటిష్టం చేయడమే కాకుండా 3256 వ్యాధులకు వైద్య సేవలు అందించేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, పి.వి.రమణారెడ్డి, బాపతి రమణారెడ్డి, కిరణ్‌కుమార్, రెడ్డి, సి.మనోహర్, బాబురెడ్డి, మధుసుదన్‌రెడ్డి, సర్వేష్‌రెడ్డి, పిహెచ్‌సీ అధికారులు, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని గూడెంచెరువు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి నిరుపేద వైద్య సేవలు పొందాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్లు గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ఎమ్మెల్యే వారికి అక్షింతలు వేసి దీవించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొన్నతోట లక్ష్మీదేవి, సర్పంచ్ నాగేశ్వరి, తహసీల్దార్ గురప్ప, ఎంపీడీఓ రాఘవేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు రాష్ట యువజన ప్రధాన కార్యదర్శి హనుమంతరెడ్డి, హృషికేశవరెడ్డి, వేణుగోపాల్, నాగేశ్వరరెడ్డి, సంజీవరాయుడు, రమణయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మైలవరం మండలంలోని తొర్రివేముల గ్రామంలో శనివారం నిర్వహించన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి పరిశీలించారు. ఈశిబిరంలో 250 మందికి వైద్య సేవలు అందించారు. ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, తహసీల్దారు తిరుపతయ్య, వైద్యులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, ఆవుల వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పెద్దనపాడు గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని వైద్యశిబిరాన్ని పరిశీలించారు. అనంతరం వైద్యుల ఆధ్వర్యంలో వివిధ వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం వస్తువులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీఓ రహమత్తులయ్య, పెద్దనపాడు సర్పంచ్ మార్తల ధనలక్ష్మీ, వై.కొడూరు వాసుదేవరెడ్డి, ఉపమండలాధ్యక్షుడు మల్లు వెంకట మోహన్‌రెడ్డి, ఎర్రగుంట్ల పీహెచ్‌సీ వైద్యులు జ్యోత్స్న, సాయిచరిత, విష్ణువర్ధన్, విజయ్‌కుమార్, ఉపసర్పంచ్‌లు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని గొల్లలగూడూరులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి సందర్శించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి నిరుపేదకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ శిబిరంలో 374 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అలాగే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో పాల్గొని గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వారికి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ అర్జున్‌రావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హసీనా, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రఓబుల రెడ్డి, రమణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదల ఆరోగ్యానికి రక్ష అని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని తిమ్మాపురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అవసరమైన వారంతా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, డాక్టర్ కరిష్మా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని నెరుసుపల్లెలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి పరిశీలించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యులను ఇంటివద్దకే పంపి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, నెరుసుపల్లె సర్పంచ్ మేడిశెట్టి వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, కడప జీజీహెచ్ ఆస్పత్రి వైద్యులు మహేష్, షర్మిళ, చక్రాయపేట, సురభి ఆస్పత్రుల వైద్యులు శివప్రసాద్, వాణి, లావణ్య, ఎంపీడీవో శివారెడ్డి, ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ రెడ్డెన్న, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని కొండపేట గ్రామపంచాయతీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే 65 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారిని అభినందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి సీహెచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు దుంప నాగిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, పీసీ కేశవరెడ్డి, శ్రీనివాసరాజు, శ్రీనివాసులురెడ్డి, దలాయి కిరణ్, తహసీల్దార్ అలీఖాన్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, ఏపీఎం గంగాధర్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని లేబాక గ్రామ సచివాలయంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి పరిశీలించి మాట్లాడారు. శిబిరంలో మొత్తం 281 మంది వైద్య సేవలను అందించారు. 12 మందిని ఉన్నత స్థాయి వైద్య సేవలకై రెఫర్ చేశారు. అనంతరం వీరారెడ్డి చేతుల మీదుగా మందులను, కంటి అద్దాలను, ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ చల్లా రాజారెడ్డి, పార్టీ నేత ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, ఎంపీడీవో జుబేద, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పార్నపల్లి సచివాలయ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యమాన్ని ఎంపీపీ రమాదేవి పరిశీలించి ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున, వైద్యులు దేవనాథరెడ్డి, రాఘవేంద్రారెడ్డి, యల్లా కుమార్, సుభాషిణి, మండల స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, సర్పంచ్ సుబ్బయ్య, ఎంపీటీసీ నాగలక్ష్మి, ఉపసర్పంచ్ వెంగమనాయుడు, తహసీల్దార్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో బిదినంచెర్ల ఆరోగ్య కేంద్ర వైద్యులు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి పోషణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరుణాకర్‌రెడ్డిలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్‌శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ పద్మనాభరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


వేముల: పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి


చెన్నూరు : గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి


చక్రాయపేట : నెరుసుపల్లెలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


వల్లూరు : కిట్లను పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి


లింగాల : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విత్తనాల పంపిణీ సజావుగా చేపట్టండి


పాచికలపాడులో విత్తన పంపిణీని పరిశీలిస్తున్న జేడీఏ నాగేశ్వరరావు

కమలాపురం : మండలంలో జరుగుతున్న శనగ విత్తనాల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక 4వ వార్డు ఆర్బీకేలో నిర్వహించిన వ్యవసాయ సిబ్బంది సమావేశంలో జేడీఏ అయితా నాగేశ్వరరావుతో కలసి ఆయన మాట్లాడారు. మండలానికి 4910 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు అయ్యాయని, 40 శాతం సబ్సిడీతో 40కిలోలు పంపిణీ చేస్తున్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జేడీఏ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ పంట నమోదు ప్రక్రియ పూర్తి అయిందని, ఈకేవైసీ 95శాతం పూర్తి అయిందన్నారు. మిగిలిన రైతులకు రేపటి లోగా పూర్తి చేయాలన్నారు. అలాగే ఈనెల 10 నుంచి 15 వరకు సామాజిక తనిఖీ నిమిత్తం ఈ-పంట నమోదు రైతుల జాబితాను ప్రదర్శిస్తారని, జాబితా చూసుకుని సవరణలు ఉంటే 18వ తేదీ లోగా తెలపాలని, 20వ తేదీ తుది జాబితా ప్రదర్శిస్తామనన్నారు. అనంతరం పాచికలపాడులో జరగుతున్న విత్తన పంపిణీని ఆయన పరిశీలించి సిబ్బంది సలహాలు, సూచనలు ఇచ్చారు.

జలకళతో మెట్ట రైతుల భూములు సస్యశ్యామలం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి


రైతులకు బోర్లు, విద్యుత్ సామగ్రి అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : రైతులపై ఎంతో ప్రేమతో జగనన్న ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళతో మెట్ట రైతుల భూములు సస్యశ్యామలం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనం వద్ద నియోజవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 12 మంది రైతులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన మోటర్లు, విద్యుత్ సామగ్రిని ఆయన రైతులకు అందజేసి మాట్లాడారు. పాదయాత్రతో రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ప్రతి దశలోనూ సాయం చేస్తున్నారని కొనియాడారు. విత్తు నుంచి విక్రయం వరకు అన్ని దశల్లో రైతులకు సాయం చేస్తున్నారన్నారు. మెట్ట ప్రాంత రైతుల భూములను సైతం సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో రైతులకు ఉచితంగా బోర్లు వేసి మోటార్లు, విద్యుత్ సరఫరా అందించడం హర్షణీయం అన్నారు. అయితే రిగ్ ఓనర్స్ సమస్యల కారణంగా కొంత మేరకు ఆలస్యం అయినప్పటికి ప్రస్తుతం ఈ పథకం ద్వారా పనులు బాగా జరుగుతున్నాయన్నారు. అయితే ఇపుడు విద్యుత్ కనెక్షన్ రైతులే తెచ్చుకుంటే బోర్, మోటార్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఆర్బీకేలను దేశంలోనే కాకుండా ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు సైతం వచ్చి పరిశీలిస్తున్నారని, వారంతా సీఎంను ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. వ్యవసాయం దండగ అన్న వారికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలో 79 బోర్లు వేసామని, అందులో 64 సక్సెస్ అయ్యాయన్నారు. అర్హులైన రైతులందరికి బోర్లు వేసి మోటార్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ పథకంతో మెట్ట భూములకు మహర్దశ కలుగుతుందన్నారు. క్లస్టర్ ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, ఏపీఓలు, ఈసీలు, టీఏలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు


జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక నగరిగుట్ట సచివాలయ పరిధిలోని నగరిగుట్ట, బీసీ హాస్టల్, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా.. ఏవైనా లోపాలున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఆడబిడ్డ లక్షాధికారి కావాలన్నదే జగన్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు గుల్జార్, కోడి రమణ, పార్నపల్లి కిశోర్, సిద్ధయ్య, డేనియల్, ఖాదర్, రవి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జమ్మలమడుగు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలను శనివారం మండల విద్యాధికారి శివప్రసాద్, పాఠశాల ప్రధానోధ్యాపాయులు పద్మనాభరాజులు ప్రారంభించారు. అండర్-14, 17 విభాగాలలో బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, యోగా పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలాలల నుంచి సుమారు 700 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చింతకొమ్మదిన్నె : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు తెలిపారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లెలో నాగిరెడ్డి పల్లె నుంచి బయనపల్లె గ్రామం వరకు రూ.16 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు వారు భూమిపూజ చేసి మాట్లాడారు. గ్రామాల్లో వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిమెంట్ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణాలను చేపట్టారన్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి కావాల్సి మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో-కన్వీనర్ కళాయాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఈ కేవైసీని వెంటనే పూర్తి చేయండి


ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న నాగేశ్వరరావు

వల్లూరు : ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని, ఇందులో 95 శాతం ఈ కేవైసీ పూర్తయిందని, వ్యవసాయ సిబ్బంది మిగిలిన రైతులందరితో ఆదివారం లోపు ఈ కేవైసీ పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు. తప్పెట్ల రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ ఈ పంట నమోదు గురించి, అందుబాటులో వున్న ఎరువుల నిల్వల గురించి, సబ్సిడీ విత్తన పంపిణీకి సంబంధించి నమోదు గురించి సిబ్బందితో ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈనెల 10 తేదీ నుంచి 15వ తేదీ వరకు ఈ పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాలను సామాజిక తనిఖీ కోరకు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామని జాబితాలను సరి చూసుకుని ఏవైనా సవరణలు వుంటే 18వ తేదీ లోపు వ్యవసాయ సిబ్బందికి తెలపాలన్నారు. సవరణలు పూర్తి చేసి ఈనెల 20 తేదీన తుది జాబితాను ఇస్తామన్నారు. వీహెచ్ఏ నీహారిక, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా ఉండాలి


విచారణలో పాల్గొన్న డ్వామా అడిషనల్ పీడీ, మండల ఇన్‌చార్జి

వేముల : గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పారదర్శకంగా చేపట్టాలని డ్వామా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డిలు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఉపాధి పనులపై జరిగిన బహిరంగ విచారణకు వారు హాజరై మాట్లాడారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు చోటు లేకుండా పక్కాగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులులేని సమయంలో ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. ఉపాధిలో కూలీలకు నిర్దేశించిన కూలి గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో వారంరోజుల పాటు సామాజిక తనిఖీ సిబ్బంది పంచాయతీల వారీగా 16 పంచాయతీలలో సామాజిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో తయారు చేసిన నివేధికలను బహిరంగ విచారణలో చదివి వినిపించారు. ఉపాధి పథకం ద్వారా డకౌట్ పాండ్స్, కండిత కందకాలు, పూడికతీత పనులు, పులివెందుల బ్రాంచ్‌కెనాల్ పూడికతీత పనులు, రైతులకు చీనీ, నిమ్మతోటల పెంపకం చేపట్టారు. ఈ పనులపై తనిఖీలు చేసి నివేధికలు చదివి రూ.52,450లు రికవరీ చేసినట్లు ఏపీఓ గంగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ సుబ్బారెడ్డి, ఏపీఓ గంగరాజు, ఉపాధి సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కలల కోసం నిరంతరం శ్రమించాలి


ప్రేరణ తరగతుల్లో మాట్లాడుతున్న రాష్ట్ర సెక్రటరీ విజయ ఆదిత్య

వేంపల్లె : విద్యార్థి దశలోనే కలలు కనాలని, ఆ కలలు సహకారం కావాలంటే గట్టి సంకల్పంతో పరిశ్రమించాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సెక్రటరీ విజయ ఆదిత్య తెలిపారు. శనివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీలో జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా దేశం నిర్మాణం అనే అంశంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తమ జీవిత విధానాలకు దేశ భవిష్యత్తుకు జోడించి దేశం మనుగడలో తమకు నష్టంగానీ, కష్టంగానీ వాటిళ్లినా దేశం పరువు ప్రతిష్టల కోసం ఏ రోజు పని చేస్తామో ఆ రోజు దేశం ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. ఇటువంటి ప్రేరణ తరగతుల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్యనే నిర్మించబడుతుందని విద్యార్థి దశ నుంచే దైశంపై గౌరవం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి, డీన్ రత్నకుమారి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

చామంతిలో వేరుకుళ్ళు తెగుళ్లపై జాగ్రత్తలు పాటించాలి

పెండ్లిమర్రి : చామంతి పూల సాగు చేసే రైతులు వేరుకుళ్ళు తెగుళ్లపై జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖ హెచ్ఓ సింధూరి తెలిపారు. శనివారం మండలంలోని పెండ్లిమర్రి గ్రామ పొలాల్లో చామంతి పూల తోటలను రైతులతో కలిసి ఆమె పరిశీలించి మాట్లాడారు. పూల మొక్కలు పై నుంచి ఎండుతూ మొక్కలు చనిపోతున్నాయి. వాటిని సమర్ధవతంగా అరికట్టడానికి ఎస్ఏఎఫ్ అను మందును రెండు గ్రాముల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మొక్కలు నాటే ముందు నెలలో జీవ ఎరువులైన ట్రైకోడెర్మావిరిడి వేసుకోవాలన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

జమ్మలమడుగు : బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులు, సహకరించిన పురోహితుడికి చట్టపరమైన చర్యలు తప్పవని సీడీపీఓ రాజేశ్వరి, మెప్మా అధికారి గంగులయ్యలు హెచ్చరించారు. శనివారం స్థానిక మెప్మా కార్యాలయంలో వారు డ్వాక్రా సంఘాల గ్రూపు లీడర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా బాల్యవివాహాలు చేయటానికి ప్రయత్నించే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. పట్టణంలో దాదాపు 400 స్వయం సహాయ సంఘాల సభ్యులు తమ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న బాల్య వివాహాలపై దృష్టి సారించాలన్నారు.